నల్లపోచమ్మకు ఎమ్మెల్యే పూజలు

సికింద్లాపూర్‌లో ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

■ శివ్వంపేట, జనవరి 3 : సికిండ్లాపూర్ గ్రామంలో నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డితోపాటు నాయకులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. నవాబ్‌పేటలో రజక సంఘం ఆధ్వర్యంలో ఈదమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, నేతలు అశోక్‌రెడ్డి, యాదాగౌడ్, చింతస్వామి, మహిపాల్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి ఉన్నారు.

దుప్పట్లు అందజేసిన సర్పంచ్

వెంకటాపూర్‌లో దుప్పట్లు అందజేస్తున్న సర్పంచ్ మహేందర్‌రెడ్డి

■ రామాయంపేట, జనవరి 3 : మండలంలోని ఆర్.వెంకటాపూర్ గ్రామంలో పేదలకు సర్పంచ్ బండారి మహేందర్‌రెడ్డి బుధవారం దుప్పట్లు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో రాయిలాపూర్ సహకార సంఘం మాజీ చైర్మన్ మల్లారెడ్డి, గ్రామస్తులు, వార్డు సభ్యులు, కార్యదర్శి ఉన్నారు.

గిరిజన గురుకులంలో ఇగ్నైట్ ఫెస్ట్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతీసురేశ్‌నాయక్

■ నర్సాపూర్, జనవరి 3 : పట్టణ సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాల/ జూనియర్ కళాశాల, ఫైన్‌ఆర్ట్స్ స్కూల్‌లో రీజినల్ లెవల్ ఇగ్నైట్ ఫెస్ట్ బుధవారం ప్రారంభమైంది. ఎంపీపీ జ్యోతీ సురేశ్‌నాయక్, కౌన్సిలర్ సునీతాబాల్‌రెడ్డి అతిథులుగా హాజరయ్యారు. ఇగ్నైట్ ఫెస్ట్‌లో 439 మంది బాలికలు, 461 మంది బాలురు మొత్తం 22 రకాల పోటీల్లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో గిరిజన పాఠశాలల రీజనల్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌గుప్తా, హెచ్ఎం భిక్షమయ్య, లెక్చరర్లు వెంకటయ్య, సుధీంద్ర, కల్యాణి, శ్రీనివాస్ ఉన్నారు.

సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

■ పెద్దశంకరంపేట, జనవరి 3 : ఉత్తులూరు గ్రామ సర్పంచ్ పార్వతీశంకర్‌గౌడ్ కుమార్తె బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుధవారం రాత్రి ఉత్తులూరుకు వచ్చి, సర్పంచ్ కుటుంబీకులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్,ఎంపీటీసీ వీణా సుభాశ్‌గౌడ్, సర్పంచ్‌లు నరేష్, సుభాశ్, సూర్యప్రకాశ్,తదితరులున్నారు.

చెరువులో పడి యువకుడి మృతి

■ చిన్నశంకరంపేట, జనవరి 3 : అంత్యక్రియలకు వెళ్లిన యువకుడు ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందిన సంఘటన సూరారం గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. సూరారం గ్రామానికి పోచమ్మ అంత్యక్రియలు మంగళవారం నిర్వహించారు. అనంతరం రాజుతోపాటు స్థానికులు చెరువులో స్నానం చేసి, ఇంటికి వెళ్లారు. అయితే, రాజు రాలేదు. గమనించిన కుటుంబ సభ్యులు చెరువుకట్ట దగ్గరకు వెళ్లగా, దుస్తులు, బూట్లు కనిపించాయి. సోదరుడు స్వామితోపాటు గతఈతగాళ్లు చెరువులో గాలించినప్పటికీ మృతదేహం లభించలేదు. బుధవారం ఉదయం చెరువులో గాలించగా రాజు మృతదేహం లభించింది. స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు రాజు చెరువులో పడి నీట మునిగి మృతి చెందాడు.

చిలిపిచెడ్ : చండూర్ ఉన్నత పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

శివ్వంపేట : దొంతిలో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మహిళలకు స్ఫూర్తి సావిత్రీఫూలే

■ జిల్లాల్లో సావిత్రీబాయిఫూలే జయంతి
■ నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు
■ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

మెదక్ మున్సిపాలిటీ/ పెద్దశంకరంపేట/ శివ్వంపేట/ చిలిపిచెడ్/ రామాయంపేట, జనవరి 3 : మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో బుధవారం సావిత్రీబాయిఫూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు సావిత్రీఫూలే చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులుగౌడ్, హఫీజొద్దీన్, రవికుమార్, ఇస్మాయిల్, గాడి రమేశ్, అమీర్, దేవ్లా తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేటలో గాంధీ చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సంగమేశ్వర్, ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షులు పున్నయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట మండలం దొంతి ఉన్నత పాఠశాలలో సావిత్రీ పూలే చిత్రపటానికి టీచర్లు నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం రవి, టీచర్లు శ్రీనివాస్, అరుణాదేవి, రాధ, రామకృష్ణ, నాగేశ్వర్‌రావు, శారధ, మాలతి, గౌరీశంకర్, లలిత, ఉమాకుమార్, సూర్య, నాగేంద్ర, రామిరెడ్డి పాల్గొన్నారు.

చిలిపిచెడ్ మండలం చండూర్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం హరిసింగ్, టీచర్లు వెంకటస్వామి, మోహన్, చందర్, వసంత, విద్యార్థులు పాల్గొన్నారు.

★ 'పేట'లో 200 మంది మహిళా టీచర్లకు సన్మానం

రామాయంపేటలో సావిత్రీఫూలే 193వ జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. పట్టణంలోని ఫూలే దంపతుల విగ్రహాలకు మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, ఎంపీడీవో ఉమాదేవి, తహసీల్దార్ రజినికుమారి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారాం, మాజీ ఎంపీపీ రమేశ్‌రెడ్డి తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీకర ఫంక్షన్‌హాల్‌లో బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో రామాయంపేట, నిజాంపేట మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మహిళా టీచర్లను సన్మానించారు. కార్యక్రమంలో దామరచెర్వు సర్పంచ్ శివప్రసాదరావు, నాయకులు పాతూరి రాజుమాదిగ, సుంకోజు దామోదర్‌చారి, చాకలి వెంకటి, చింతల శేఖర్, స్వామి, రమేశ్, వినయ్, దండు శివ, అల్లాడి వెంకటి, యాదగిరి, రామచంద్రం, పోచమ్మల శ్రీనువాస్, కిషన్, సంజీవులు, నరేశ్, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సబ్బని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట : మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

రామాయంపేట : సన్మాన కార్యక్రమానికి హాజరైన మహిళా ఉపాధ్యాయులు

ఊరూరా 'ప్రజాపాలన'

■ కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ
■ అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి
■ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మెదక్ మున్సిపాలిటీ/ నర్సాపూర్/ రేగోడ్/ రామాయంపేట/ చేగుంట/ కొల్చారం/ వెల్దుర్తి , జనవరి 3 : జిల్లాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నది. బుధవారం జిల్లా కేంద్రం, మెదక్ పట్టణంలోని 17, 18, 19, 20వ వార్డుల్లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్, కౌన్సిలర్లు జయరాజ్, వసంత్‌రాజ్, లలిత, లక్ష్మీనారాయణగౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్ మున్సిపాలిటీలోని 9, 10వ వార్డుల్లో ప్రజాపాలన దరఖాస్తులను మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ కౌన్సిలర్లతో కలిసి స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ మహేశ్, కౌన్సిలర్లు సునీతాబాల్‌రెడ్డి, బుచ్చేశ్‌యాదవ్ ఉన్నారు. రేగోడ్ మండలం తాటిపల్లిలో తహసీర్దార్ బాలలక్ష్మి, ఆర్ఐ ఫిరోజ్, ఎస్సై సత్యనారాయణ, పీఆర్ఏఈ ఈశ్వర్‌నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రామాయంపేట మండలం అక్కన్నపేట, సుతారిపల్లి గ్రామాల్లో ఎంపీడీవో ఉమాదేవి, తహసీల్దార్ రజినికుమారి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సంధ్య, నర్సమ్మ, కార్యదర్శులు సరిత, పద్మ ఉన్నారు.

చేగుంట మండలం ఉల్లితిమ్మాయిపల్లి, రెడ్డిపల్లి, వల్భాపూర్, కర్నాల్‌పల్లి గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి జమ్లా నాయక్, తహసీల్దార్ గియా ఉన్నీసాబేగం ప్రజాపాలన నిర్వహించారు. దరఖాస్తులను తప్పులు లేకుండ పూర్తి చేసి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్‌యాదవ్, ఏవో హరిప్రసాద్, ఏపీఎం లక్ష్మీనర్సమ్మ, ఏఈలు మమత, వెంకటేశ్, కార్యదర్శి జగదీశ్, సర్పంచ్‌లు లక్ష్మీజ్ఞానేశ్వర్‌గౌడ్, గీత, ఎంపీటీసీ శంభుని రవితోపాటు స్థానిక నాయకులు ఉన్నారు.

కొల్చారం మండలం వరిగుంతం, సీతారాంతండా, వసురాంతండా, వెంకటాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన కొనసాగింది. వరిగుంతం, సీతారాంతండాలో తహసీల్దార్ మహ్మద్ గఫార్‌మియా, వసురాంతండా, వెంకటాపూర్‌లో ఎంపీడీవో గణేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన జరిగింది. వరిగుంతంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ మేఘమాల పాల్గొన్నారు. సర్పంచ్‌లు ఉమ, శ్రీనివాస్‌నాయక్, మోతీ పాండునాయక్, నెల్లి కిష్టయ్య దరఖాస్తులను స్వీకరించారు.

ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలి...

అభయహస్తం పథకాలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని నర్సాపూర్ నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ తెలిపారు. వెల్దుర్తిలో నిర్వహించిన ప్రజాపాలనలో ఎంపీపీ స్వరూప, జడ్పీటీసీ రమేశ్‌గౌడ్‌తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. రేషన్‌కార్డు ఉన్నవారితోపాటు లేనివారు ఆధార్‌కార్డుతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ తులసీరాం, ఆర్ఐ జయభరత్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యమ్మాఆంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.

కొల్చారం : వరిగుంతంలో దరఖాస్తుల స్వీకరణ

వెల్దుర్తిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డీఆర్డీవో పీడీ శ్రీనివాస్, ఎంపీపీ, జడ్పీటీసీ

బస్సు, ఆటో ఢీ.. ఒకరు మృతి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 3 : ప్రైవేట్ స్కూల్ బస్సు, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన బుధవారం మెదక్ పట్టణంలో జరిగింది. సీఐ వెంకటేశం తెలిపిన వివరాలు .. డాన్‌బాస్కో పాఠశాలకు చెందిన బస్సు కోర్టు వైపు వెళ్తుండగా బోధన్ చౌరస్తా నుంచి బస్టాండ్ వైపు వస్తున్న ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోడ్రైవర్ ఎండీ ఆన్వర్‌తోపాటు ప్రక్కనే కూర్చున్న హావేళీఘనపూర్ మండలకేంద్రానికి చెందిన కమ్మరి రవీందర్(50) తీవ్రంగా గాయపడ్డారు. వీరిని ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా రవీందర్ మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

చోరీ కేసులో ముగ్గురికి రిమాండ్

చిన్నశంకరంపేట, జనవరి 3 : సెంట్రింగ్ డబ్బాలను దొంగలించిన ముగ్గురిని రిమాండ్ తరలించినట్లు ఎస్సై నారాయణగౌడ్ బుధవారం తెలిపారు. చిన్నశంకరంపేట మండలంలోని కొర్విపల్లి, చెన్నాయపల్లి, మడూర్ గ్రామాల్లో రాత్రి సమయంలో చందాపూర్‌కు చెందిన ప్రశాంత్, మాసాయిపేటకు చెందిన సోహేల్, అంబాజిపేటకు చెందిన చంద్ర ముగ్గురు కలిసి వివిధ ప్రాంతాల్లో సెంట్రింగ్ డబ్బాలను దొంగలించారు. మంగళవారం సాయంత్రం చిన్నశంకరంపేట మండలకేంద్రంలోని అనంత పద్మనాభస్వామిగుట్ట వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ట్రాలీ ఆటోలు సెంట్రింగ్ డబ్బాలను షిఫ్ట్ చేస్తున్నారు. పోలీసులకు అనుమానం రావడంతో వారిని విచారించగా సెంట్రింగ్ డబ్బాలు దొంగలించినట్లు తెలిపారు. ముగ్గురు వ్యక్తులు గతంలో తూప్రాన్, శివ్వంపేట, వెల్దుర్తి, మెదక్, భూంపల్లి, దౌల్తాబాద్ మండలాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ముగ్గురు వ్యక్తులపై ఇప్పటికే 11 కేసులు నమోదైనట్లు వెల్లడించారు. 1135 సెంట్రింగ్ డబ్బాలను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నారాయణగౌడ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.